శారద పరిశ్రమలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని కంటకాపల్లి వద్దనున్న శారద పరిశ్రమలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విశాఖపట్నం వి. సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతరం వ్యక్తిగత భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పరిశ్రమలోని కార్మికులు, ఉద్యోగులకు భద్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, పోటీలను నిర్వహించారు. పొందిన బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ దాస్, సీనియర్ జీఎం(ఎంఎం)అనంత్ కుమార్, సీనియర్ జీఎం (సివిల్) విజయ్ భాస్కర్, డీజీఎం ఈహెచ్ఎస్ సూర్య భాస్కర్, డీజీఎం హెచ్ఆర్ సన్యాసిరావు, హెచ్ఆర్ ప్రతినిధి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గణాంక విషయాలలో జాగ్రత్తలు అవసరం

సచివాలయ సిబ్బందికి కమిషనర్ సూచన

విశాలాంధ్ర -విజయనగరం : సచివాలయాలకు ముఖ్యమైన గణాంక వ్యవహారాలలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎడ్యుకేషన్, ఎమినిటీస్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పాలన వ్యవహారాలకు సంబంధించి ముఖ్యమైన గణాంక విషయాలకు సంబంధించి మరింత మెరుగుగా, సమర్థవంతంగా ఉండాలని అన్నారు. క్యాష్ బుక్ల నిర్వహణ, అకౌంట్స్ వ్యవహారాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎడ్యుకేషన్ కార్యదర్శులు సమీకరించిన నిధులను ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థకు జమ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. కుళాయి చార్జీలు వసూలు చేస్తున్న ఎమినిటీస్ కార్యదర్శులు ఎప్పటికప్పుడు వసూలైన మొత్తాలను నగరపాలక సంస్థకు జమ చేసే విధంగా చూడాలన్నారు. సొంత నిధులుగా భావించి ఏ ఒక్కరు వాటిని వినియోగించకూడదని స్పష్టం చేసారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో అకౌంటెంట్ నరసింహరాజు, జేఏవో కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఖేలో గేమ్స్‌కు సత్య డిగ్రీ& పీజీ కళాశాల విద్యార్థి కె.పవన్‌కుమార్ ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ&పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కే.పవన్‌కుమార్ ఇటీవల కాకినాడలో జరిగిన ఖేలో ఇండియా ఎంపిక ప్రక్రియ లో ఫెన్సింగ్ క్రీడ కు ఎంపిక అయ్యాడు. ఈ నెల 14 నుంచి 18 వరకు కేరళ లో జరిగే అంతర్ రాష్ట్ర పోటీలకు పవన్ కుమార్ వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ శశి భూషణ రావు మాట్లాడుతూ నిరంతర సాధన ఏలక్ష్యం సాధించడానికి అవసరం దానిని అమలు చేస్తూ ముందుకు వెళ్తే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. పవన్ నీ ప్రోత్సహించి నగదు బహుమతిని అందజేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ దొరికిన అవకాశాన్ని అంది పుచ్చుకుని దానికోసం నిరంతరం కృషి చేస్తే తప్పకుండా సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా వుంటామని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపునాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు ఇవ్వాలి

వ్యవసాయ రైతు కార్మిక కార్యదర్శి అప్పారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని గాదిలోవ, లక్ష్మీపురం గిరిజన గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని శృంగవరపుకోట అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమ్యను ఆ గ్రామల ప్రజలు తో కలిసి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కె అప్పారావు కోరారు. ఈ విషయానికై ఏపీవో రమ్య సానుకూలంగా స్పందించి శుక్రవారం ఆ గ్రామాల సందర్శన నిర్వహించి పనులు గుర్తించి త్వరలోనే ఉపాధి పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఏర్పాటుచేసి సుమారు 20 సంవత్సరాలు గడిచిందని 80 రూపాయలతో మొదలైన ఈ పథకం ప్రస్తుతం 270 రూపాయలుగా వేతనం ఉందని పెరిగిన నిత్యవసరాలకు ఈ వేతనం సరిపోవడం లేదని ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేస్తూ ప్రభుత్వం ఉపాధి కూలీలకు 700 రూపాయలు సగటు కూలీగా నిర్ణయించి సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలంటూ అదే విధంగా ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలకు వేసవి అలవెన్సు ఇవ్వాలని టూల్ కిట్ ఏర్పాటుచేసి పని సమయాలలో వడదెబ్బ తగలకుండా మంచినీరు మజ్జిగ అందజేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కండిపల్లి భీముడు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు

విశాలాంధ్ర-లక్కవరపుకోట : యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు అని శృంగవరపుకోట రూరల్ సీఐ ఎల్ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రంగరాయపురం గ్రామంలో సోమవారం రాత్రి విశాఖ డే యి రి పాల సేకరణ కేంద్రంవద్ద రంగరాయపురం గ్రామస్తులతో ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత గంజాయి, మాదకద్రవ్యాలు (డ్రగ్స్), దూ మ, మద్యపానం వంటి అలవాటులకు బానిస అయ్యి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పలు సూచనలు చేశారు, అలాగే సైబర్ క్రైమ్ మోసగాళ్లపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల పట్ల ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. వీరి పట్ల అప్రమత్తంగా ఉండి డబ్బు పోగొట్టుకొని మోసపోవద్దని సూచించారు. గ్రామాల్లో హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జీవించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. ప్రతి మహిళను గౌరవించవలసిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, పీసీ ప్రసాద్ రావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అట్టాడ సర్పంచ్‌పై దాడి చేసినవారిని అరెస్టు చేయాలి

ఎస్ఐను కోరిన మండల సర్పంచ్‌ల సంఘం

వి శా లా ం ధ్ర - జా మి : మండలంలోని అట్టాడ గ్రామంలో సోమవారం రాత్రి ఓపండగ చేసేందుకు నిమిత్తం జరుగుతున్న ముందస్తు సమావేశంలో ఓవ్యక్తి గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్న దొరపై దాడి చేసి చేతితో కొట్టడం జరిగింది. దీనిపై సర్పంచ్ వెంటనే జామి పోలీసులకు ఫిర్యాదు చేసారు. అయితే దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని మంగళవారం మండల సర్పంచ్‌ల సంఘం, వైసీపీ నేతలు కలిసి జామిస్టేషన్‌కు వచ్చి ఎస్ఐ వీర జనార్ధన్‌ను విన్నవించారు. గ్రామంలో ఏవివాదాలు వచ్చినా పరిష్కరించాల్సిన సర్పంచ్‌పైనే దాఇ చేస్తే ఇక సర్పంచ్‌లకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తికి తెలుగుదేశం పార్టీ నేతలు మద్దతుగా ఉన్నారని, వారి పెద్దలతో పోలీసులపై వత్తిడి తెచ్చి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. సర్పంచ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కిలారి సూర్యారావు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పాండ్రంకి సంజీవి, ఎంపిపి అరుణ, ఇతర సీనియర్ నేతలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గృహ విద్యుత్ వినియోగదారులకు సువర్ణ అవకాశం

విశాలాంధ్ర-మెరకముడిదాం : గర్భం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 54 గ్రామాలకు సమ్మర్ స్పెషల్ ఆఫర్ క్రింద ఒక కిలో వాట్‌కి అసలు ధర 2250/- రూపాయలు వేసవిలో ఎక్కువ విద్యుత్ వాడుకొనేవారికి ఒక కిలో వాట్‌కి 50% సబ్సిడీ రాయితీతో 1250 రూపాయలు, మార్చి ఒకటి నుండి జూన్ నెలాఖరు వరకు ఈపీ డిసిఎల్ వెబ్ సైట్‌లో, మీ సేవలో దరఖాస్తు చేసుకొని, తగిన చార్జీలు చెల్లించి అదనపు లోడును, క్రమ బద్ధీకరించుకోవలెను అని గర్భం సబ్ స్టేషన్ ఎఈ తెలియపరిచారు.

ఈనెల 15 వరకు ప్రపంచ గ్లోకోమా వారోత్సవాలు

డిఎం & హెచ్ ఓ ఎస్.జీవనరాణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 9 నుండి ప్రారంభమైన ప్రపంచ గ్లోకోమా వారోత్సవాలను ఈనెల 15 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. జీవ న రాణి తెలిపారు మంగళవారం వీటికి సంబంధించిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ గ్లోకోమా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా గతంలో గ్లోకోమా ఉన్న , 40 సంవత్సరములు పైబడిన వారికి వచ్చే అవకాశం ఉందన్నారు. కంటికి సంబంధించిన గాయాలు ఉన్న దీర్ఘకాలికంగా థైరాయిడ్ వాడడం వల్ల కూడా ఈ గ్లకోమా వచ్చే అవకాశం ఉందన్నారు. గ్లోకోమా ఉన్నవారు వెంటనే డాక్టర్ ను సంప్రదించి డ్రాప్స్ వాడాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

నగరపాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఆంద్ర జలాశయం నుండి నీటిని విడుదల చేయించినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో ఈఈ టి.రాయల్‌బాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు ఆంద్ర ప్రాజెక్టు వద్దకు వెళ్లి, అక్కడ విడుదలవుతున్న నీటి ప్రక్రియను పరిశీలించారు. ఆంధ్ర ప్రాజెక్టు గేట్ నెంబర్ 2 నుండి ఈ మేరకు నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచనలతో ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రతి ఏడది వలె ఈసారి కూడా నీటి విడుదలకు చొరవ చూపాలని కోరగా, అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టారు. ఆంద్ర జలాశయం నుండి నేరుగా మర్రివలస, పిట్టాడ, మెంటాడ, గజపతినగరం, డోలపేట, జీవపేట మీదుగా మొత్తం 40 కిలోమీటర్లు ప్రవహించి నెల్లిమర్ల వద్దనున్న చంపావతి నది వాటర్ ప్రాజెక్ట్ వద్దకు చేరుతుంది. అక్కడ ఎస్ ఫిల్ట్రేషన్ ఊటబావుల వద్ద నుండి నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ ద్వారా విజయనగరం నగరపాలక సంస్థకు నీటి పంపిణీ జరుగుతుందని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈసందర్భంగా తెలిపారు. ఆంధ్ర నుండి నెల్లిమర్ల వద్దకు నీరు చేరేందుకు సుమారు వారం రోజులు కాలవ్యవధి పడుతుందని తెలిపారు. వేసవిలో కూడా నగర ప్రజలకు యధావిధిగా మంచినీటి సరఫరా చేసేందుకు అన్నివిధాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా అవసరమైన నీటిని మాత్రమే వినియోగించుకుని ఆన్ ఆఫ్ స్విచ్‌లను విధిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

సిబిఎం గర్ల్స్ హైస్కూల్ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌పై

ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో ప్రస్తావించాలి

సిబిఎం స్కూల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చెవిలో బంతిపూలు పెట్టుకొని వినూత్న నిరసన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో ఉన్నటువంటి వందేళ్ళ చరిత్ర కలిగిన సిబిఎం గర్ల్స్ స్కూల్ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు, గుర్తింపు రెన్యువల్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గ ప్రధాన సమస్య కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) ప్రస్తావన చేయాలని కోరుతూ సిబిఎం స్కూల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చెవిలో బంతిపూలు పెట్టుకుని వినూత్నంగా స్కూల్ గేటు ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడులు మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా రెవెన్యూ రికార్డులు తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్‌కి సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు స్కూల్ గుర్తింపుతో సక్రమంగా నడుస్తున్న టైంలో కారు చౌకగా అమ్మడం జరిగిందని ఇది ముమ్మాటికీ దుర్మార్గమని ఆరోపించారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్‌పై ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలకు స్పందించి ఎమ్మెల్యే బేబీనాయన శాసనసభ్యులు బేబీ నాయన ప్రెస్‌మీట్ పెట్టి అందులో స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్‌పై సమగ్ర విచారణ జరిపిస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంతమంది వ్యక్తులు స్కూలు గుర్తింపు రెన్యువల్ కాకుండా దబ్బు రాజకీయం అండదండలతో స్కూల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బేబీ నాయన ఈ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ స్కూల్ రికగ్నిషన్ రెన్యువల్ అసెంబ్లీలో ప్రస్తావించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రవికుమార్. సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ నాయకులు ఎం శ్రీహరి ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి తులసిరామ్, యాళ జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'యువత పోరుబాట' విజయవంతం చేయాలి

వైసీపీ నేత మాజీ డిసిసిబి చైర్మన్ వివి చినరామనాయుడు

విశాలాంధ్ర-వేపాడ : విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళం విప్పేందుకు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నేడు అనగా బుధవారం చేపట్టబోయే యువత పోరుబాటను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వేపాడ ప్రెస్ క్లబ్ లో మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడుతో కలసి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో యువతను విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 భృతి ఇవ్వాలని, త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్ వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4వేల600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకొని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరుద్యోగు లతో కలిసి కలెక్టర్ కార్యాలయంకు పెద్దఎత్తున చేరుకొని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఈకార్యక్రమానికి విద్యార్థులు నిరుద్యోగులు వారి తల్లిదండ్రులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గీ బాబు,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, వైసీపీ నాయకులు వర్రి కన్నబాబు, వంటాకు భాస్కరరావు, కిలపర్తి మురళి, మెలిపాక రమణ, నాగిరెడ్డి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

గాలి కుంటువ్యాధిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

డాక్టర్ సతీష్

విశాలాంధ్ర-బాడంగి : పశువులకు వచ్చే ముఖ్య వ్యాధులలో ఒకటైన గాలి కుంటి వ్యాధిపై రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ ఎం సతీష్ కుమార్ నాయుడు తెలిపారు. మండలం కోడూరు పిన్నవలస రామచంద్రపురం గ్రామాల్లో మంగళవారం పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిని ముందుగా గమనిస్తే పశువులకు ఇటువంటి హాని కలగదు అన్నారు. ముందుగా పశువులకు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని రైతులకు సూచించారు. వేసవి కాలంలో పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు ముఖ్యంగా పొలాల్లో ఇంకిపోయిన నీరును పశువులు తాగకుండా చూసుకోవా లన్నారు. కోడూరు ఆర్.ఎస్.కె పరిధిలో గల పిన్నావలస, రామచంద్రపురం గ్రామంలో డాక్టర్. యం.సతీష్ కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో పశు సహాయక సిబ్బందితో గాలి కుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

పి-4 సర్వే వేగవంతం చేయాలి : ఎం.పి.డి.ఒ

విశాలాంధ్ర- తెర్లాం : మండలంలో జరుగుతున్న పి-4 సర్వే వేగవంతంగా చేయాలని ఎంపీడీవో రేగి. రాంబాబు తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. సర్వేలలో ఓటిపి నెంబర్ సిబ్బందిఅడుగు తున్నప్పుడు లబ్ధిదారులుతెలుసు కొని చెప్పాలని ఆయన తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరం, లేగ దూడల ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర -దత్తిరాజేరు : మండల పరిధిలో గల దత్తి గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం మరియు లేగ దూడల ప్రదర్శన పోటీల కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వైవి రమణ మరియు ఉపసంచాలకులు రాధాకృష్ణ పాల్గొని పాడి రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు సరఫరా మరియు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు బ్రూ సెల్లా టీకాలు వాటి వలన కలిగే లాభాలు గురించి తెలియజేశారు. ఆడపెయ్యల కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు(సెక్స్ సార్టెడ్ సెమెన్) సరఫరా మరియు వాటి వలన పశు సంపద పెరుగుతుందన్నారు. 120 పశువులకు గర్భకోస నివారణ చికిత్సలు,58 లేగదూడలకు పోటీ మరియు చికిత్సలు అందించామన్నారు. పశువులకు అవసరమైన మందులు, పోటీలకు కావాల్సిన బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం సహాయ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అవినాష్, దినేష్ కుమార్, సురేష్, జగదీష్, వెంకటరమణ, పశుసంవర్ధక సిబ్బంది, బోడసింగి సత్తిబాబు, తలారి రామస్వామి పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ఈనెల 14 న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపు నిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జన సైనికులకు పార్టీ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి జనసైనికుడి ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. తన కార్యాలయంలో పార్టీ జెండాలు అందుబాటులో వున్నాయని తెలియజేశారు. విజయనగరం నియోజకవర్గం నుండి 6 బస్సులు, 50 కార్లు ద్వారా జనసైనికులు, వీర మహిళలు ఆవిర్భావ సభకి బయలదేరుతున్నారని తెలియజేశారు. పార్టీలో ఎలాంటి గ్రూప్‌లు లేవన్నారు.విజయనగరంలో జరిగిన సన్నాహక సభకి సమాచారం లేకపోవడం, అదేరోజు కాకినాడలో లాజిస్టిక్స్ కమిటీ మీటింగ్ వుండటంతో సన్నాహక సభకి తాను హాజరుకాలేకపోయానని వివరణ ఇచ్చేరు.తనకి ఎలాంటి గ్రూప్‌తో సంబంధం లేదన్నారు. కేవలం తనది పవన్‌కళ్యాణ్ గ్రూప్ మాత్రమేనన్నారు. అధినేత, పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు.

మద్యం అమ్మకాలను నియంత్రించాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : మద్యాన్ని నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని అందించి మద్యాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. నాసిరకం మద్యాన్ని అమ్మడం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడి ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపులను పెంచి ప్రధాన రహదారులు పక్కన పెట్టడం వలన ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. మద్యం షాపులు ప్రైవేట్ వ్యాపారులకు ఇవ్వడం వలన సిండికేట్ గా మారి మద్యం ధరలు పెంచి గ్రామాల్లో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారని విమర్శించారు. మద్యాన్ని నియంత్రించాలని, నాణ్యమైన మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సీపీఎం చేసిన ప్రజా చైతన్య యాత్రలో బెల్ట్ షాపులు, నాసిరకం మద్యం, మద్యం ధరలపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా రన్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించకపోతే ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యుగంధర్, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా స్థాయి కరాటే పోటీలో విజయనగరం పట్టణంలోని గురుదత్తా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పతకాలను సాధించారు. ఈ విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈనెల 9,10 తేదీలలో విజయనగరం పట్టణంలోని రాజీవ్ క్రీడా మైదానంలో జరిగిన ఫస్ట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్ షిప్-2025 జిల్లా స్థాయి కరాటే పోటీలో కె.శివగణేష్ కాటా, కుమిటీ రెండు విభాగాలలో బంగారు పతకాన్ని సాధించాడు. పి.హేమంత్ కాటా లో బంగారు, కుమిటీలో కాంశ్య పతకం సాధించాడు. మహమ్మద్ సమీర్ కాటాలో కాంస్య, కుమిటీలో వెండి పతకం గెలుచుకున్నాడు. ఆర్. ఇందిర ప్రియదర్శిని కాటాలో కాంస్య, కుమిటీలో వెండి పతకం, సిహెచ్.రిషిత, హర్షవర్ధన్‌లు రెండింటిలో కాంశ్య పతకం సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.పద్మ శంకర్‌రావు, కోచ్ కె.సంతోష్‌లు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మోహనకృష్ణ ఎంపిక

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలకు చెందిన మద్దిల మోహనకృష్ణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 14వ తేదీ నుంచి కడప జిల్లాలో జరిగే ఉమ్మడి బాలబాలికల ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జట్టు తరుపున పాల్గొంటాడు. మోహనకృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవల్ల ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నడిపేన సూర్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

జూడో రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : జూడో రాష్ట్రస్థాయి పోటీలకు పట్టణంలోని కేజీబీవీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 15, 16 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ జూడో పోటీలకు జిల్లా నుంచి మహిళల విభాగంలో ఈ పాఠశాలకు చెందిన జె కావ్య, పి పావని, పి జ్యోత్స్న రాణి, ఎస్ దిల్లీశ్వరి, కె భార్గవి, బి దీపిక, సత్య, అనూష, జయలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉమ తెలిపారు. వీరిని పీఈటీ రమణి, ఉపాధ్యాయినులు అభినందించారు.

స్వయం సంరక్షణతోనే అంగవైకల్యం నివారరించవచ్చును

విశాలాంధ్ర-మెంటాడ : చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యక్తిగత స్వయంసంరక్షణ తోనే అంగవైకల్యం నిర్మూలించవచనని చల్లపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యధికారి డా. ఉషారాణి తెలిపారు. లెప్రా సొసైటీ ఆధ్వర్యంలోలో చల్లపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన డిపి ఎం ఎమ్మార్ క్యాంపులో ఆమె మాట్లాడుతూ కుష్ఠువ్యాధి లో అంగవైకల్యం నివారణకు వ్యక్తిగత స్వీయా సంరక్షణ పాటించాలని స్పర్శలేని, మొద్దుబారిన పాదాలు కలిగినవారు తగు జాగర్తలు పాటించాలని తెలిపారు. జిల్లా కుష్ఠు నిరూలానా పారా మెడికల్ ఆఫీసర్ యల్. అప్పలస్వామి మాటలు ఆడుతూ స్పర్శ లేని, నొప్పి లేని మచ్చలు ఉంటే కుష్ఠు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవా లని తెలిపారు. ఈ సందర్భంగా కుష్ఠువ్యాధిలో అంగవైకల్యం తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలిజేసి ఉచితంగా సెల్ఫ్ కేర్ కిట్స్ అందిచటం జరిగింది. బె కార్యక్రమంలో లెప్రా సొసైటీ ఫిజియోతెరపిస్ట్ లావణ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్ లెంక రమణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజరు ఉదయకుమార్, లెప్రా సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది 15 మంది కుష్ఠు వ్యాధి బాధితులు పాల్గొన్నారు.

పోలిపల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొండ్రు కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం జరుగుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి కోండ్రు మురళీ మోహన్ సతీమణి కోండ్రు శ్రీలక్ష్మి వారి కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించారు. ఆలయ ఈవో బీ.వి.మాధవరావు టిడిపి నాయకులు మరుపు జగన్ మోహన్, గంధి గోపి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను నాయకులు , కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ నెల్లిమర్ల నగర పంచాయతీ నాయకులు జానా ప్రసాద్, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పార్టీ ఆవిర్భావ సభపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత జరుగుతున్న పార్టీ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో సభకు అధిక సంఖ్యలో బయలుదేరాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు నల్లి చంద్రశేఖర్, ఎంఎం నాయుడు, మజ్జి రాంబాబు, పలిశెట్టి దొరబాబు, బంగారు శంకరరావు, భానుప్రకాష్, వాసు, శంకర్, చిన్న, పళని, రవి, భాష, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం, నగర పంచాయతీల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వి సుదర్శనరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15వ తేదీకి ముందు ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటువంటి వారు వార్డు, గ్రామ సచివాలయాల్లోనూ, మీసేవ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, విచారణ చేపట్టిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నంబర్ 30 జారీచేసిందని తహసీల్దార్ చెప్పారు.

రామతీర్థంలో 'శ్రీమద్రామాయణ వైభవం' పారాయణం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో 'శ్రీమద్రామాయణ వైభవం' పారాయణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. రామస్వామి వారి ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో భగవద్రామానుజ దాస బృందం సభ్యులు శ్రీమన్నారాయణ వైభవంలోని 15 అధ్యాయములను పారాయణం గావించారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధి కందాల రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 108 పుణ్యక్షేత్రాల్లో గ్రంథ పారాయణం చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే సింహాచలం, రామతీర్థం, విజయనగరంలోని మన్నార్ రాజగోపాలస్వామి ఆలయాల్లో పారాయణం గావించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీకి ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : పెనుబోతు దుర్గా ప్రసాద్, పెనుబోతు భాస్కర్ తాతయ్య కీర్తి శేషులు కొల్లి లక్ష్మణ్, పెను బోతు త్రినాథ్ జ్ఞాపకార్థం మంగళవారం నేతాజీ గ్రంథాలయం వద్ద పాదచారులు కోసం మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నేతాజీ గ్రంథాలయం స్థాపకులు ఈర్ల సంజీవ్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాతయ్య జ్ఞాపకార్థం ప్రతీ ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్రి సతీష్, గొర్రెల శ్రావణ్ కుమార్, ఆటో యూనియన్ నెరిల్ల భూషణ్‌రావు, నెరిల్లయోగి గంటసాధు, కడారి రే రా జు, వోలెటి మల్లే సు స్వామి, పాతేటి లోకేష్, పోలి రాజు, మడి సంగం, దత్తి కిరణ్, శెట్టి సూర్య నారాయణ, పక్కి సీతంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీశ్రీశ్రీ అభయా ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠ

పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎడ్ల పరుగు ప్రదర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి-వెల్దాం గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ విగ్రహంతో పాటు ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 12న బుధవారం ఉదయం 6 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు 10 గంటలకు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ సమీపంలో భక్తులకు భారీ అనుసమారాధన కార్యక్రమం నిర్వహించబడినని, మధ్యాహ్నం మూడు గంటల నుండి ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించి గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని, రాత్రి 9గంటల నుండి బొబ్బిలి సింహం అనే సాంఘిక నాటకం కడు రమ్యంగా ప్రదర్శింపబడునని గ్రామ పెద్దలతో పాటు కమిటీ సభ్యులు తెలిపారు.

పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి : డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ రూపవతి

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడు పేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రూపవతి అన్నారు. మంగళవారం ఆమె పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ నెల 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఏ విదంగా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శతశాతం ఉతీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె అన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియేట్ విద్యార్థులు ఏ విదంగా పరీక్షలు రాస్తున్నారని అడిగి తెలుసుకొని గురుకులంలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తెలిపారు. ఫిజిక్స్ పరీక్ష రాసి వచ్చిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను పరీక్ష ఎలా రాసారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల యొక్క రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు పరీక్షల సమయంన రాత్రి చదువుతున్న సమయంలో పాలు, బిస్కట్లు, పండ్లు, ఎక్కువగా అందించాలని ఉపాధ్యాయ సిబ్బందికి ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణపై ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో ఆమె వెంట ప్రిన్సిపాల్ యు.ఉషారాణి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో వైభవంగా వేణుగోపాలస్వామి తీర్థ మహోత్సవం

కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం
అలరించిన మహిళా కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని గుడివాడ గ్రామంలో గ్రామ దైవం వేణుగోపాల స్వామి తీర్థ మహోత్సవం 10,11తేదీలలో గ్రామ పెద్దల సారథ్యంలో నిర్వహించగా అత్యంత వైభవంగా ముగిసింది. మొదటి రోజు సోమవారం తీర్థ మహోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని భక్తులు స్వామివారికళ్యణం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పసుపు, కుంకాలు సమర్పించుకొని, దూప దీప నైవేద్యాలతో మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం రాత్రి 7గంటలకు వేద పండితుల నడుమ కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణాన్ని జరిపారు. అలాగే 2వ రోజు మంగళవారం తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం నాలుగు గంటల నుండి రాంబిల్లి వారిచే మహిళా కోలాటం నిర్వహించగా చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే రాత్రి 7గంటల నుండి నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువకులను ఉర్రూతలూగించింది. ఈ రెండు రోజుల తీర్థ మహోత్సవాన్ని విజయవంతంచేసినందుకుగాను చుట్టుపక్కల గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

19వ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-మెంటాడ : మండల కేంద్రం మెంటాడ గ్రామంలో వేంచేసి ఉన్న విశ్వక్సేన, శ్రీ మహాలక్ష్మి, శ్రీ భూవరాహ స్వామి, శ్రీ లక్ష్మీదేవి, శ్రీ గరుడాళ్వార్లు, శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, ఆరాధన, సేవాకాలం, నిత్య హోమాలు, నివేదన, మంగళస్నానం, తీర్థ ప్రసాదముల వినియోగం, సాయంత్రం 5 గంటల నుంచి గోవిందనామములు, లక్ష్మి అష్టోత్తరం, విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య హోమం, నివేదన తీర్థ ప్రసాదముల వినియోగం పూజా ఉంటుంది. మార్చి 12 న ఉదయం 10 వాసవి భజన మండల సే విజయనగరం గాన అమృతం కన్యకా పరమేశ్వరి సహస్రామం, పుణ్యాహవాసం, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు .మహాలక్ష్మి హోమం, సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం 5.30 గంటలకు స్వామివారికి వార్షిక కళ్యాణం, 10 ఉదయం 7 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, విశేష హోమాలు, మార్చి 10 మార్చిన ఉదయం 8 గంటలకు చూర్ణోత్సవం, ఉదయం 9 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం, ఉదయం 10.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ పుష్పయాగం, ధ్వజావరోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రూ 200, 70,30 రూపాయలు చెల్లించాలని తెలిపారు.

ఘనంగా చిన్నమ్మ తల్లి అమ్మవారి పండగ

విశాలాంధ్ర-రామభద్రపురం : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన రామభద్ర పురం గ్రామానికి చెందిన చిన్నమ్మ తల్లి అమ్మవారి పండుగ మంగళవారము అంగరంగ వైభవంగా జరిగింది. మెయిన్ రోడ్ లో ఉన్న చిన్నమ్మ తల్లి అమ్మవారి గద్దె వద్దకు భక్తులు క్యూ లైన్ లో దర్శనము కొరకు పో టు ఎత్తారు. పసుపు కుంకుమ టెంకాయలు చీరలు తో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్క ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి చిన్నమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యం కొరకు కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. అలాగే సిఐ నారాయణరావు ఎస్సై వెలమల ప్రసాదులు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించారు. అలాగే భక్తులు దాహార్తి తీర్చేందుకు మజ్జిగ మంచినీరు సదుపాయం కల్పించారు. అలాగే కోలాటం తప్పుడు గుళ్ళు తదితరు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ పెద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ కమిటీ సభ్యులు కలిసి పండుగను ఘనంగా జరిపించారు.

నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్ : పట్టణంలో కుసుమగజపతి నగర్‌లో ఉన్న సంస్థ కార్యాలయంలో, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సంస్థ, విజయనగరం పట్టణ కన్వీనర్‌గా త్యాడ ప్రసాద్ పట్నాయక్, కో-కన్వీనర్‌గా కంటిమహంతి మురహరి సంజీవరావుని సంస్థ వ్యవస్థాపకులు- అబ్దుల్ రవూఫ్, గౌరవ అధ్యక్షులు నాలుగెస్సుల రాజు, అధ్యక్షులు కొత్తలి ఏర్నాయుడు, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ చేతులమీదుగా నియామక పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో ఉన్న లైబ్రరీలను బలోపేతం చేస్తూ, నిరుపయోగంగా ఉన్న పాత గ్రంథాలయాలు ఎక్కడైనా ఉంటే, వాటిని ఉపయోగం లోకి తెచ్చి, గ్రంథాలయాల ద్వారా ప్రజలకి జ్ఞానదానం కల్పించాలని, ప్రజల సహకారంతో అందుకు తగ్గ కృషి చేయాలని తెలియజేశారు.

ఎస్ కోటలో మహిళా ఉపాధ్యాయుల సదస్సు

పది రోజులపాటు మహిళా సదస్సులో నిర్వహిస్తాం : యుటిఎఫ్ మండల శాఖ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మహిళా టీచర్ల సదస్సు లో ముఖ్యఅతిథిగా విజయ గౌరి పాల్గొని వక్తగా మాట్లాడారు. మహిళా హక్కుల కోసం,వేతనాలు కోసం,ఓటు హక్కు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాలు త్యాగానికి ప్రతీక అని అన్నారు ఇన్నేళ్ళు గడిచిన మహిళను రెండో శ్రేణి పౌరులుగా చూడటం,హింస, వేధింపులు,విద్యా లేమి, ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత సాధించడంలో వెనుబాటుతనం వంటివి ఈనాటి కి వెంటాడుతున్న సమస్యలుగా ఉన్నాయని అన్నారు. వాటిని ఎదుర్కొని సాధన కోసం కార్యాచరణను వేగవంతం చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం గా మహిళా టీచర్లు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిళా హక్కుల సాధనకై కార్యాచరణను వేగవంతం చేద్దాము. అని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మహిళా ఉపాధ్యాయులను అందరికి సన్మాన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయగౌరి, ఎస్ కోట మండల డిప్యూటీ తహశీల్దార్ సునీత మండల విద్యాశాఖ అధికారులు బి నరసింగరావు, పిజి లక్ష్మీ తిమిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం.బి.ప్రకాశరావు హాజరయ్యారు. మండలమహిళా ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, మండల యూటీఎఫ్ నాయకత్వం పాల్గొన్నారు.

నాణ్యతతో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించి, అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ భవనంపై వర్షాలు కారణంగా వచ్చే లీకేజీలను నియంత్రించేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వర్షపు నీరు స్లాబ్లోకి దిగి పోకుండా చేపట్టిన చర్యలను అధికారులను, టెక్నీషియన్స్‌ను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు కార్యాలయం లోగల వీడియో కాన్ఫరెన్సులో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్సు హాలుకు సీలింగును ఏర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను చేపట్టి, త్వరితగతిన వీడియో కాన్ఫరెన్సు హాలును వి.సి.లు నిర్వహించేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అనంతరం, పోలీసు కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి, భవనం చుట్టూ కూడా అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు చేయాలన్నారు. పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల కమాండ్ కంట్రోల్, కో-ఆపరేటివ్ బిల్డింగును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అమర్చిన సిసి కెమెరాలను కమాండు కంట్రోల్‌కి అనుసంధానం చేయాలన్నారు. నేర నియంత్రణ, కేసుల ఛేదనకు సిసి ఫుటేజులను పెద్ద టివిల్లో పరిశీలించే విధంగా కమాండు కంట్రోల్ రూంలో పెద్ద ఎల్.ఈ.డి. టెలి విజన్లును ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఏఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్ ఎన్.గోపాలనాయుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత పోరుకు వైసీపీ శ్రేణులు తరలిరావాలి

పోస్టర్‌ను ఆవిష్కరణలో మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో కూటమి సర్కార్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిందని, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్ అన్నారు. దీనిపై వైసీపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈనెల 12న అన్ని జిల్లా కేంద్రాలలో యువత పోరు పేరుతో ధర్నా, ర్యాలీలతో నిరసన తెలియజేయనున్నామని ఆయన అన్నారు. ఈమేరకు మంగళవారం జామిలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వక పోవడంతో అటు విద్యార్థులు, ఇటు విద్యా సంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులకు ఎన్నికల ముందు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 5వేలుకు పనిచేస్తున్న వలంటీర్లును తొలగించారని అన్నారు. నిరుద్యోగులకు నెలకు 3వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి 9 నెలలు అయిందని, ప్రతీ నిరుద్యోగికి రూ.27వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ 12న ఉదయం విజయనగరం జిల్లా కేంద్రంలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు చిన్న శ్రీను ఆధ్వర్యంలో జరిగే యువత పోరు కార్యక్రమానికి మండలంలోని 25 పంచాయతీల నుంచి అధిక సఃఖ్యలో కార్యకర్తలు, నేతలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పొంద్రంకి సంజీవి, సీనియర్ నేతలు నెక్కలి రమణ, వాక అప్పారావు, ఎంపిపి ఎస్.అరుణ, వైస్ఎంపిపి గేదెల వెంకటరావు, సర్పంచ్‌లు కిలారి సూర్యారావు, సుబ్రహ్మణ్యం, చంద్రునాయుడు, పిన్నింటి రవి, పోతల అమ్మన్నదొర, వసిరాము, లగుడు దేముడు, సంతోష్,జె.సూరిదేముడు, మజ్జి హరి, డోల గణపతి తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ : ఈనెల 12న జరిగే ఛలో కలెక్టరేట్ వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరిగే యువత పోరును నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ రాయిపిల్లి రామారావు యం.పి.పి రెడ్డి సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన మండల పరిషత్ ఆవరణలో వైసీపీ మండల కన్వీనర్ రాయిపిల్లి రామారావు యువత పోరు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో యువతకు, విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వాటి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. త్రైమాసికాలుగా ఫీజు రీయంబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 4,600 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చెయ్యాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 3 వేలు ఇవ్వాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్లతో కలెక్టరేట్ వద్ద యువత పోరు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ పోరుకు నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ యం.పి.పి సారిక ఈశ్వరరావు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రెడ్డి రాజ అప్పలనాయుడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రేగిడి రాంబాబు గేదెల సతీష్ లెంక రత్నాకర్ నాయుడు కాపరపు నాయుడు బాబు లచ్చిరెడ్డి అప్పల నాయుడు బంగారం నాయుడు పొట్నూరు శ్రీనివాసరావు తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరలో పలు స్వచ్ఛంద సంస్థలు పులిహోర, బిర్యాని, మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-రాజాం : శ్రీ పోలిపల్లిపైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా మంగళవారం పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, సేవా సంస్థలు భక్తులకు 'పులిహోరీర, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు ఉచితంగా అందజేసారు. ఎండవేడిమి చాలా ఎక్కువగా ఉంది. ఈ సమయం లో స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన ప్రసాదం వితరణ కార్యక్రమం భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించింది. పులిహోర, బిర్యానీ పంపిణీ రాజాం వాసవీ క్లబ్, ఆధ్వర్యంలో బిర్యానీ పంపిణీ చేపట్టారు. అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. లోలుగు సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర, మజ్జిగ పంపిణీ లోలుగు సుశీలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లోలుగు మదన్ మోహన్ భక్తుల సౌకర్యార్థం పులిహోర, మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసారు. ఎఎంసి సేవా ఫౌండేషన్, మానవత సంస్థల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ అమ్మవారి ఆలయం వెనుకభాగంలో స్థానిక అమ్మవారి కోలనీ, ఆదర్శనగర్ కు చెందిన ఎఎంసి సేవా ఫౌండేషన్, మానవత సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసారు. ఎఎంసి సేవా ఫౌండేషన్ అధినేత బలివాడ కృష్ణమూర్తి, గౌరి దంపతులు ప్రతీ నెలా అమ్మవారి కి రూ. 4 వేలు విలువ చేసి స్వీట్ బూందీ ప్రసాదం అందజేస్తున్నారు. దానిని అర్చకులు అమ్మవారికి నైవేద్యం గా సమర్పించి, భక్తులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం జాతర సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేసారు. మజ్జిగ పంపిణీ ప్రారంభించిన సిఐ అశోక్ కుమార్ మజ్జిగ పంపిణీని సిఐ అశోక్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సభ్యులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, పెంకి చైతన్యకుమార్, పెంకి గౌరీశ్వరరావు, ఆర్చిపల్లి వెంకటనాయుడు. నీలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపి యువత పోరును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొత్తవలస : రాష్ట్రవ్యాప్తంగా చదువుతున్న విద్యార్థులను కూటమి ప్రభుత్వం దగా చేస్తుందని నేడు జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్తవలస మండల అధ్యక్షులు ఒబ్బిన నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు స్కాలర్షిప్, విద్యా దీవెన, వసతి దేవన సకాలంలో అందజేసి విద్యార్థులకు న్యాయం చేసేవారమని.. నేడు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయకుండా చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మండలంలో ఉన్న అధికారులంతా కూటమి నాయకులకు ఊడిగం చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, తహసిల్దార్ మొదలుకొని అందరూ అధికారులు అదే పరిస్థితి అని ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు వచ్చి పోతూ ఉంటుందని కానీ ఉద్యోగం 50 సంవత్సరాలు ఉంటుందని ఆ విషయం అధికారులు మర్చిపోతున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజన విశ్వవిద్యాలయం మళ్లీ ఇక్కడే ప్రారంభిస్తామని గొప్పలు చెప్పారని ఇప్పుడు ఆ మాటకి కట్టుబడి ఉంటారా అని ప్రశ్నించారు. మా పార్టీ సర్పంచులను నాయకులను చిన్నచూపు చూడడం తహసిల్దార్ కు తగదని మా నాయకులు చూస్తే తల తిప్పుకుంటూ వెళ్లిపోతున్నారని తహసిల్దార్ తెలుగుదేశం పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అందరినీ సమాన భావంతో చూసేవాళ్ళమని నేడు అనామకులైన కూటమి నాయకుల్ని వేదిక మీద పిలిచి మా పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను అవమానిస్తున్నారని ఈ విషయంపై స్థానిక శాసనసభ్యురాలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, కొత్తవలస, చినరావుపల్లి, అప్పన్నపాలెం సర్పంచులు మచ్చ ఎర్రయ్య రామస్వామి, బుసాల దేవుడు, కోన దేవుడు, మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్(శివ), జేసిఎస్ కన్వీనర్ బొంతల వెంకటరావు, మాజీ పిఎస్ సి ఎస్ చైర్మన్ గోరపల్లి రవి, నాయకులు రంగుడు పవన్ కుమార్, గేదెల త్రినాథ్ మూర్తి, ఐతంశెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ : వైయస్సార్సీ సి పి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 12వ తేదీన విజయనగరంలో యువత పోరు కార్యక్రమము విజయవంతం చేయాలని ఎంపీపీ పిరు బండి హైమావతి జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జాగరపు అప్పారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వగృహంలో విలేకరుల సమావేశము ఏర్పాటు చేశారు యువత పోరు పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఎంపిపి హైమావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. జడ్పిటిసి నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ జైహింద్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రానిచ్చి విద్య వైద్య రంగాలు భ్రష్టు పట్టిపోయాయని యువత పీజులు కట్టలేక మధ్యలో అర్ధాంతరంగా చదువులు నిలిపివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జాగరపు అప్పారావు మండల వైసిపి పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలి

బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గొట్టాపు చిన్నం నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గొట్టా పు చిన్నం నాయుడు ఆకాంక్షించారు. మంగళవారం తూర్పు కాపు ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పాలవలస యసస్విని జన్మదిన వేడుకలను ఆయన హాజరయ్యారు. యసస్విని కి పూల బుకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ కులాలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ముందుకు నడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, జిల్లా అధ్యక్షులు అంబల్ల అప్పలనాయుడు, కోట్ల కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.